నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ రీజియన్
మంగళవారం | జనవరి 02. 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యే ఐలయ్యను కలిసిన వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులుని, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇరువురిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి గురించి చర్చించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

దూదిమెట్ల బాలరాజ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ గొర్రెల మేకల పెంపకందారుల ఫెడరేషన్ మాజీ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువతో ఘనంగా సన్మానించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆలేరు వ్యవసాయ మార్కెట్కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, బీఆర్ఎస్ ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, విద్యార్థి విభాగం నాయకులు కెమిడి సిద్దేశ్వర్, రైతు సంఘం నాయకులు జూకంటి ఉప్పలయ్య, నంద ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



- ఉద్యోగాలపై నిరుద్యోగుల గురి
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై పేదల కోటి ఆశలు
- వేతన సవరణ కోసం ప్రభుత్వ ఉద్యోగుల ఎదురుచూపులు
- వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతుల వేడుకోలు
- పదవులపై రాజకీయ నేతల సమీకరణాలు
- అంబరాన్నంటిన న్యూ ఇయర్ వేడుకలు
- హుషారెత్తించిన కేరింతలు
- అర్ధరాత్రి వరకు సాగిన వేడుకలు

కొత్త సంవత్సరంలో...

కొంగొత్త ఆశలు

నవతెలంగాణ-సూర్యాపేట

కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టాం. జిల్లాలో గతేడాది 2023లో ఎన్నో తీపి, చేదు జ్ఞాపకాలను మిగిల్చింది... గతం ఓ జ్ఞాపకం... వర్తమానం... అనుభూతి... భవిష్యత్తు ఆసక్తి.. ఈ మూడింటి కలయిక జీవితం. కాలగమనంలో కలిసిపోయిన 2023 మాత్రం కొంతమందికి మధురాను భూతులు పంచితే మరి కొందరిని చేదు జ్ఞాపకాల తీరానికి తీసుకెళ్లింది. యుగం క్షణంలా కరిగిపోతున్న ఈ తరుణంలో మన పరుగు దేనికోసం, లక్ష్యమంటూ లేని జీవితం వృథా ప్రయాస అంటారు మేధావులు. పాత సంవత్సరానికి గుడ్బై చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గడిపే ప్రతి సెకను ఎంతో విలువైనదిగా పరిగణించి ముందుకు సాగాలని నవతెలంగాణ కోరుకుంటుంది.

ఒక సంవత్సరం పోయిందంటే ఎన్నో అనుభవాలు, అనుభూతులు, ఆశలు, నిరాశలు, ఎత్తు పల్లాలు, తీపి, చేదు అనుభవాలతో నిండిన సంవత్సరం. కాలచక్రంలో ఎన్నో సంవత్సరాలు పోతుంటాయి. అయితే ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క అనుభూతిని మిగిలిస్తుంది. జిల్లాలో అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. రాజకీయాలలో కూడా పేను మార్పులు జరిగాయి. ఈ క్రమంలోనే జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మంచి జోష్ మీద ఉన్నది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఒక సూర్యాపేట స్థానం తప్పితే మిగతా 11 చోట్ల ఓటమి చెందిన విషయం తెల్సిందే.

జిల్లాలో కాంగ్రెస్ మూడు స్థానాలలో బీఆర్ఎస్ ఒక స్థానంతో సరిపుచ్చుకుంది. ఈ క్రమంలో గడిచిన సంవత్సరం కాంగ్రెస్ పార్టీకి లాభదాయకంగా మారగా బీఆర్ఎస్ పార్టీకి తీవ్రంగా నష్టం జరిగింది. ప్రధానంగా నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ జిల్లాలో ఆదివారం రాత్రి పూట మహిళలు ఇండ్ల వద్ద రంగు రంగుల ముగ్గులు వేశారు. అనేకచోట్ల నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ కేక్ కటింగ్లు జరిగాయి. మిఠాయి, స్వీట్ షాపులలో స్వీట్లు, కెకుల, కూల్ డ్రింక్స్, చికెన్ బిర్యాని ప్యాకేజీల కొనుగోలుతో జిల్లా పరంగా సందడి చోటు చేసుకుంది. అదేవిధంగా మద్యం దుకాణాలు కిటకిట లాడాయి. ఎక్కడ చూసినా కూడా అర్ధరాత్రి వరకు కూడా నూతన సంవత్సర వేడుకల సందడి కనిపించింది. యువకులు ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ తమ స్నేహితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని స్నేహితులంతా కలిసి కేక్ ఏర్పాటు చేసి కేరింతలు కొట్టారు. కొన్నిచోట్ల డీజే లు పెట్టి నృత్యాలు చేస్తూ న్యూ ఇయర్ ఆస్వాదించారు. హ్యాపీ న్యూ ఇయర్... హ్యాపీ న్యూ ఇయర్ అంటూ యువతీ యువకులు నృత్యాలు చేస్తూ... బాణాసంచాలు కాల్చుతూ ఎంజాయ్ చేశారు.సోమవారం తెల్లవారు జాము వరకు కూడా కొన్ని ప్రాంతాల్లో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. ఈ క్రమంలోనే 2023 వీడ్కోలు పలుకుతూ 2024 కు ఘన స్వాగతం పలుకుతూ కేరింతలు కొట్టారు.

కొత్త వసంతంలో అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. ప్రధానంగా జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, తుంగతుర్తి, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. అదేవిధంగా జిల్లాలోని ప్రధాన ఆస్పత్రులను అప్గ్రేడ్ చేస్తామన్న హామీలు నెరవేరలేదు. నూతన సంవత్సరంలోనైనా అభివృద్ధి పనులలో వేగం పెంచాలని జిల్లా వాసులు కోరుకుంటున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఈ సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగాలపై నిరుద్యోగుల ఆశలు పెట్టుకున్నారు. ఇది గాక గత పది సంవత్సరాలుగా పదవులకోసం ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నామినేటెడ్ పోస్టుల పై గురి పెట్టారు . అదేవిధంగా ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతులు వేడుకుంటున్నారు. ఆశలు ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కొత్త సంవత్సరం తమ ఆశలు, ఆశయాలు నెరవేరాలని జిల్లా వాసులు కోరుకుంటున్నారు. ప్రభుత్వం ఈ నెలలో ప్రకటించ నున్న జాబ్ క్యాలెండర్ కోసం లక్షలాది మంది నిరుద్యోగులు,ఉన్నత విద్యా అభ్యసిస్తున్న విద్యార్థులు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎలాగైనా సరే ఉద్యోగాల పై గురిపెట్టి వాటిని సాధించాలనే ఆశయం వారిలో నెలకొంది. ఉద్యోగులు వేతన సవరణ జరుగుతుందని ఇదిగాక బదిలీలు, ప్రమోషన్లు, పోస్టింగ్లు లాంటి వాటిపై ఆశలు పెట్టుకున్నారు. మరోవైపు వ్యసనాల నుండి కనీసం ఈ ఏడాదైనా దూరంగా ఉండాలని కొందరు ప్రమాణాలు చేస్తున్నారు. రాజకీయ పార్టీల నేతల్లో అధికార పార్టీకి సంబంధించి నామినేటెడ్ పదవులు వస్తాయని ఆశిస్తున్నారు. అదేవిధంగా ఈ సంవత్సరంలో జరిగే పార్లమెంట్, సర్పంచ్, జెడ్పీటీసీ ఎన్నికలలో పోటీ చేయాలని పలు పార్టీలకు చెందిన ఆశావహులు ఎదురుచూస్తున్నారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నుండి జిల్లాకు చెందిన మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి లకు ఈ సంవత్సరంలో తప్పనిసరిగా ఏదైనా పదవి దక్కుతుందని కాంగ్రెస్ శ్రేణులు ఆశపడుతున్నారు. డబల్ బెడ్రూమ్ ఇల్లు,స్థలం ఉన్నవారికి ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షలు,200 యూనిట్లు కరెంట్ బిల్లు మాఫీ,500 గ్యాస్ సిలిండర్, మహిళలకు 2500 తదితర అభివృద్ధి పనుల అమలు ఏర్పాట్లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు బిజీబిజీగా గడుపుతున్నారు. ఈ సంవత్సరం ఎస్సారెస్పీ, మూసి, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు త్రివేణి సంగమంగా మారుతాయని రైతులు ఆశిస్తున్నారు. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ వర్గాల వారికి ఈసారైనా రుణాలు తమకు న్యాయంగా లభిస్తాయని ఆశిస్తున్నారు. అవినీతి, అక్రమాలు లేని 2024 సంవత్సరం కావాలని జిల్లాలో ప్రతి ఒక్కరూ. కోరుకుంటున్నారు. అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాల్సిన అవసరం ఉంది. అందుకోసం ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు. కొత్త సంవత్సరానికి అందరూ కోటి ఆశలతో స్వాగతం పలుకుతూ తమ కలలు నెరవేరాలని కోరుకుంటున్నారు.



డ్రగ్స్ రవాణాపై ఉక్కు పాదం మోపుతాం

- నల్లగొండ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన చందనా దీప్తి
- 2012 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి



నవ తెలంగాణ -నల్లగొండ టౌన్

నల్లగొండ జిల్లాలో డ్రగ్స్ రవాణా వినియోగం మీద ఉక్కు పాదం మోపుతామని నూతన ఎస్పీ చందనా దీప్తి పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్పీగా పనిచేసిన అపూర్వ రావు సిఐడి ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కి బదిలీ కాగా ఆమె స్థానంలో 2012 బ్యాచ్ కు చెందిన చందనా దీప్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిది అని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో డ్రగ్స్ రవాణా మరియు వినియోగం అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద క్రమం తప్పకుండా చేస్తున్న తనిఖీలతో పాటు, ప్రత్యేక ఎసటి బృందాలు ఏర్పాటు చేసి చేపడుతున్న ఆపరేషన్ల ద్వారా ఎన్నో గంజాయి, ఓపియం, హెరాయిన్ వంటి ఇతర నిషేధిత డ్రగ్స్ సరఫరా ముఠాలను పట్టుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలిసీ తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల యువత యొక్క బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయన్నారు. నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్పీని అడిషనల్ ఎస్పీ హనుమంతరావు, ఎస్బి డిఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, నల్లగొండ డిఎస్పీ, శ్రీదర్ రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, డీసీఆర్బీ డీఎస్పీ సైదా, సిఐలు, రౌతు గోపి, నాగ దుర్గ ప్రసాద్, సత్యనారాయణ, ఆర్ఐలు, ఎస్సైలు, డీపీఓ సిబ్బంది ఎస్పీకి స్వాగతం పలికారు.

జగదీశ్రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన చైర్పర్సన్



నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డిని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి జగదీష్ రెడ్డి ని సన్మానించారు. ఈ సంవత్సరం అభివృద్ధి పరంగా ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణం స్వర్ణ పేటగా మారుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

అభయహస్తం, ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో పెట్టిన అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలనీ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రతినిధి బృందంతో ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కలిసి 15 అంశాలతో కూడిన ప్రజా సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించినట్టు తెలిపారు.. అటవీ హక్కు చట్టం-2006 ప్రకారం 13లక్షల ఎకరాల భూమిలో చేసుకుంటున్న పేద రైతులకు పోడు హక్కు పత్రాలు ఇవ్వాలని, 15లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని వారందరికి రైతు భరోసా పథకం వర్తింపజేయాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, అర్హులైన పేదలందరికి 120గజాల ఇంటి స్థలం ఇచ్చి రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు. ఉద్యమ సమయంలో చేపట్టిన కార్యకర్తలపై పెట్టిన కేసులను ఉపసంహరించాలన్నారు. రాష్ట్రంలో సీలింగ్, మిగులు భూములను ప్రభుత్వం స్వాదీనం చేసుకోని నిరుపేదలకు పంచాలన్నారు. ప్రతి గ్రామంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో నిర్మించాలన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశ్వారు. ధరణి పోర్టల్ను సవరణ చేసి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితమే అనేక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఇండియా కూటమి సర్వశక్తులు ఒడ్డించి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డబ్బికార్ మల్లేష్, మల్లు గౌతంరెడ్డి, జగదీశ్ చంద్ర, వీరేపల్లి వెంకటేశ్వర్లు, పరుశురాములు రవినాయక్, రామ్మూర్తి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యారంగ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీఎస్యూటీఎఫ్ డివిజన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతికి నూతన సంవత్సర శుభాకాంక్షలు, ఎమ్మెల్యే గా గెలుపొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వం పదేండ్లుగా ఉద్యోగ ,ఉపాధ్యాయ సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని అస్తవ్యస్థం చేసిందన్నారు. అని ఉపాధ్యాయ సంఘాల సలహాలు సూచనలతో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామన్నారు. ప్రతినెలా మొదటి వారంలోపు ఉద్యోగుల ఉపాధ్యాయుల వేతనాలను చెల్లిస్తామన్నారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, పూర్వ అధ్యక్షులు ఆర్ ధనమూర్తి, రాష్ట్ర నాయకులు కె ఎ మంగా, జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు, ఆడిట్ కమిటీ సభ్యులు కేఏ జనార్ధన్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చందా శ్రీనివాసరావు, మండలాల బాధ్యులు మాతంగి శ్రీనివాస్, మండవ ఉపేందర్, అంజనేయులు, బాబు, కె ఎస్ ఆర్ రెడ్డి, మోతీలాల్ ,బచ్చయ్య, నక్క శీను, సత్తార్, లక్ష్మీనారాయణ,రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రిలో భక్తుల రద్దీ



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నూతన సంవత్సర పురస్కరించుకొని భక్తులు భారీ సంఖ్యలో రావడం తో రద్దీ ఏర్పడింది.ఉదయం నుండే భక్తులు బారి సంఖ్య లో తరలి రావడం తో ఆలయంలోని క్యూ లైన్ లు భక్తులతో నిండి పోయాయి.ధర్మదర్శనానికి మూడు గంటలు ప్రత్యేక దర్శనానికి గంట సమయం పట్టింది. కొండపైనఉన్న బస్టాప్తోపాటు కిందఉన్న కళ్యాణకట్ట పుష్కరిణి వద్ద భక్తులు హడావిడి కనిపించింది.నూతన సంవత్సరం సందర్భంగా నరసింహ స్వామిని భువనగిరి ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 సంవత్సరంలో 10వ తరగతి చదివిన మండలంలోని రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన టి.అలివేలు భర్త కొన్ని నెలల క్రితం మృతి చెందడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు సోమవారం అలివేల స్వగృహానికి వెళ్లి 33 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు విష్ణు, నోముల వెంకటరెడ్డి, కోరే బీరప్ప, మహాలక్ష్మి ,నాగం సత్తిరెడ్డి, స్కైలాబ్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా సతీమణి రాజేశ్వరి, అదనపు కలెక్టర్లు సిహెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి తో కలసి కలెక్టర్ కేక్ కట్ చేశారు.ఈ సందర్ధంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు.



సాగర్లో ముగిసిన రాష్ట్రస్థాయి జూనియర్ నెట్ బాల్ క్రీడా పోటీలు

- ట్రెడిషనల్ , ఫాస్ట్ ఫైవ్లో నల్గొండ విజేత
- ట్రెడిషనల్లో బాలురు, ఫాస్ట్ ఫైవ్లో బాలికలు

నవతెలంగాణ-నాగార్జున సాగర్

మూడు రోజులుగా నాగార్జునసాగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జూనియర్ నెట్బాల్ పోటీలు సోమవారం ముగిసాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 22 జిల్లాల నుండి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు .ట్రెడిషనల్ రాష్ట్రస్థాయి జూనియర్ నెట్ బాల్ పోటీల విభాగంలో ఫైనల్ లో నల్గొండ జట్టు విజేతగా నిలువగా నారాయణపేట జట్టు రన్నర్గా నిలిచింది. ట్రెడిషనల్ బాలికల విభాగంలో మేడ్చల్ జట్టు మొదటి స్థానంలో విజేతగా నిలువగా రెండో స్థానం దక్కించుకున్న నల్గొండ జట్టు రన్నర్గా నిలిచింది . సోమవారం నిర్వహించిన ఫాస్ట్ ఫైవ్ ఫైనల్ పోటీల్లో బాలుర విభాగంలో మహబూబ్నగర్ ,నారాయణపేట పోటీ పడగా నారాయణపేట జట్టు విజేతగా నిలువగా మహబూబ్నగర్ రెండవ స్థానాన్ని దక్కించుకొని రన్నర్ గా నిలిచింది. ఫాస్ట్ ఫైవ్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీల్లో బాలికల విభాగంలో నల్గొండ, మేడ్చల్ జట్ల మధ్య జరిగిన హోరాహోరీ క్రీడా పోటీల్లో నల్గొండ జట్టు విజయం సాధించి మొదటి స్థానంలో విజేతగా నిలువగా ,మేడ్చల్ జట్టు రెండవ స్థానం దక్కించుకొని రన్నర్గా నిలిచింది. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు విక్రమాదిత్య రెడ్డి, ఉపాధ్యక్షులు సారత్ ఖాన్, జిల్లా యువజన క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్, నెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాజాఖాన్ ,ఉమ్మడి నల్లగొండ జిల్లా నిర్మల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, నెట్ బాల్ క్రీడా పోటీల ఆర్గనైజింగ్ చైర్మన్ రిటైర్డ్ పీఈటీ అనురాధ, సెయింట్ జోసెఫ్ పాఠశాల హెచ్ఎం అన్నమ్మ, నెట్ బాల్ పోటీల ఆర్గనైజింగ్ సభ్యులు ఎం .శ్రీనివాసరావు ,మిట్టపల్లి శ్రీనివాసరావు, రాజగోపాల్ రెడ్డి ,పేరయ్య ,తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని ప్రేమ మందిరం చర్చిలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జెడ్పిటీసీ మామిడి అనితఅంజయ్య హాజరై కేక్ కట్ చేసి చర్చి యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను పాస్టర్ల సంఘం మండల అధ్యక్షులు పేరాల రాజారత్నంతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నూతన సంవత్సరంలో మండల ప్రజలందరూ సుఖఃసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షేక్ జానిమియా, కొన్న జానయ్య, భీంపంగి చంటి, బుగ్గే కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2024 క్యాలెండర్‌ను కలెక్టర్ వెంకట్రావు ఆవిష్కరించారు. సోమవారం స్థానిక కలెక్టర్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఎంప్లాయిస్ పాల్గొని ఆయన్ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ బడే సాబ్ ,జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ జాఫర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.డి. ఖాజా మైనుద్దీన్, ట్రెజరర్ ఎండి. జానీ పాషా, పబ్లిక్ సెక్రెటరీ షేక్ జానీ బాబు, జాయింట్ సెక్రెటరీ ఎండి. రహీం ఖాన్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ ఎం.డి. అల్లావుద్దీన్, హానరబుల్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-చివ్వేంల



మండల వ్యాప్తంగా ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. సోమవారం చివ్వేంల మండల కేంద్రంలోని మన్నా చర్చిలో పాస్టర్ సామ్యేల్-ఎస్తేరు రాణి ఆధ్వర్యంలో ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంగీత పరిచర్య బెన్ని, విన్ని ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పారు ప్రజలు. 2023 డిసెంబర్ 31 సందర్భంగా 2024కు ఆత్మీయ వందనం తెలుపుతూ యువతతో పాటు పలువర్గాలు చెందిన వ్యక్తులు విందు వినోదాలతో వేడుకలు నిర్వహించుకున్నారు. విద్యార్థులు కేక్‌లుకట్‌చేసి పంచుకున్నారు. సోమవారం అర్ధరాత్రి 12 గంటలు దాటగానే 2024 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ టపాసుల మోతలతో పలు గ్రామాలలో సందడి నెలకొంది. కేక్‌కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటు సంబరాలు జరుపుకున్నారు. యువకులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేరింతలు కొట్టారు. సోమవారం మహిళలు ఉత్సాహంగా తమ ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి వాకిళ్లను అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పలుఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో, అన్నీ శుభాలు కలగాలని భక్తులు పూజలు చేస్తున్నారు.

అర్హులందరికీ ప్రజా పాలన దరఖాస్తులు వెంటనే అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతే



రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులకు దరఖాస్తుల పంపిణీ చేయడంలో జరుగుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం మోతే మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేక గ్రామాలలో అర్హులైన వారికి దరఖాస్తులు అందక అప్లై చేసుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వానికి తమ కోర్కెలను దరఖాస్తులలో, తెలుపుకొని, నూతన ప్రభుత్వం నుండి సహాయం పొందాలని ప్రజలు వెయ్యి కండ్ల తో ఎదురు చూస్తుంటే, వారికి ప్రభుత్వ నుండి ఇచ్చే దరఖాస్తులు అందక పోవడంతో నిరాశలో ఉన్నారన్నారు.అర్హులు అందరికి వెంటనే దరఖాస్తులు అందజేయాలని ఆయన అధికారులను కోరారు. దరఖాస్తులు స్వీకరణ కేంద్రాలలో కనీస సౌకర్యాలైన తాగునీరు, మరుగుదొడ్లు, నీడసౌకర్యం కల్పించాలని కోరారు. దరఖాస్తు కావాలని అడిగిన ప్రతి ఒక్కరికి దరఖాస్తులు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులుగుంట గాని ఏసు,కక్కిరేణి సత్యనారాయణ,కిన్నెర పోతయ్య,చర్లపల్లి మల్లయ్య, సోమ గానిమల్లయ్య, బానోతు లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మ ఆలయంలో కసిరెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి జిల్లా కేంద్ర శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఆయనకు ఆలయ చైర్మన్ తోటకూర వెంకటేష్ యాదవ్ పూలమాల శాలువాతో ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తోటకూర వెంకటేష్ యాదవ్, ఇతరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో అంతా భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సమాజ సేవకులను గుర్తించాల్సిన బాధ్యత, మనందరిపై ఉందని, సామాజిక చైతన్యం కలిగిన ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని శాసనసభ్యులు మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సోమవారం స్థానిక జమ్మిగడ్డలో శ్రీ అరవింద ధ్యాన మందిరంలో జరిగిన ధ్యాన కార్యక్రమంతో పాటు విద్యానగర్ లో గల సంత్ నిరంకార్ కేంద్రాలలో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమాలో సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరు అందించే నిస్వార్థమైన సేవలే అద్భుతమైన ఫలితాలు అందిస్తాయని తెలిపారు .ఇతరుల పట్ల ప్రేమ దయ గుణాలతో మెరిగేవారికి ఎప్పుడు విజయమే చేపడుతుందన్నారు. ఇటువంటి మానవతా కేంద్రాలు మానవ మనుగడకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. తద్వారా నేర్చుకున్న శాంతి సహనాలే అద్భుత విజయాలకు సోపానాలుగా దోహదపడతాయన్నారు. యోగా ధ్యానాలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. అనంతరం కొద్దిసేపు నేతలు, ఆధ్యాత్మిక నిర్వాహకులతో కలిసి జగదీశ్ రెడ్డి ధ్యానం చేశారు.ఈ కార్యక్రమంలో గుంటకండ్ల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దోస్పాటి గోపాల్,వేదాస్ వెంకయ్య, కొల్లు మధుసూదన్ రావు, అంగిరేకుల నాగార్జున, మీలా మహదేవ్ ,కడారు సరళ దేవి, పెద్దిరెడ్డి గణేష్, ఉప్పల ఆనంద్ ,డాక్టర్ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



తెలంగాణ మలిదశ ఉద్యమంలో పోరాటం చేసిన కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మలి దశ ఉద్యమకారుల ఐక్య కార్యాచరణ నియోజకవర్గం కన్వీనర్ మేకల నాగేశ్వరరావు మరియు మలిదశ ఉద్యమకారులు అన్నారు సోమవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్లో మలిదశ ఉద్యమకారుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకంలో ఎఫ్ ఐ ఆర్ గీటు రాయిగా పేర్కొన్నది అన్నారు ఆ విధంగ దరఖాస్తులు చేస్తూనే ఉద్యమ కాలంలో ఎఫ్ ఐ ఆర్ లు ఉన్న వారిని గుర్తిస్తూ పేర్లు లేని వారిని నమోదు కాని వారిని పరిగణలోకి తీసుకోవాలన్నారు అమరులైన వారి కుటుంబ సభ్యులను పరిగణలోకి తీసుకోవాలన్నారు ఈ ఉద్యమకారులు వారు కోరుకున్న నియోజకవర్గ కేంద్రంలో లేదా మండల కేంద్రంలో 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ పది లక్షలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు ఉద్యమకారుల సమస్యలను నియోజకవర్గ శాసనసభ్యుడు సివిల్ సప్లై నేటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వివరించనన్నట్లు తెలియజేశారు 2009 నుండి 2014 వరకు ఐపిసి 144 ,151,165,575 సెక్షన్ల కింద ఆర్డీవో ఎంఆర్ఓ కార్యాలయాలలో బైండోవర్ కేసుల వివరాలను సేకరించి ఉద్యమకారులకు న్యాయం జరిగే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో దొడ్డ నరసింహారావు ఎడ్ల విజయ్ అజయ్ చంద్రారెడ్డి నూకల చంద్రం కోర నాగేశ్వరరావు శీలం వీరయ్య ఎండిలతీఫ్ పెండిప్రోలు కోటేశ్వరరావు కడియాల రామకృష్ణ అనంత రాములు బిక్షం ఉమామహేశ్వరరావు పచ్చిపాల ఉపేందర్ కోటిరెడ్డి పాండు నాయక్ దుండిగల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

అమరవీరుల ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం లు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరవీరులు పెద్దింటి కొండల్ రెడ్డి, తొట్ల ఉప్పలయ్య 10వవర్ధంతి సందర్భంగా వారి స్మారక స్థూపాల ముందు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరంనివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకామ్రేడ్ పెద్దింటి కొండల్ రెడ్డి, తొట్ల ఉప్పలయ్యలు గ్రామంలో సిపిఎం పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. నేటి యువత నాటి అమరవీరుల స్ఫూర్తితో పాలకుల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బొజ్జ శ్రీను, సామ వెంకట్ రెడ్డి, తొట్ల లింగయ్య, బత్తుల సోమయ్య, గజ్జల కృష్ణారెడ్డి, కూసు సైదులు, గజ్జలశ్రీనివాస్ రెడ్డి,బాణాల విజయ్ రెడ్డి,తొట్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు

ఐక్య ఉద్యమాలతోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ-కోదాడరూరల్



ఐక్య ఉద్యమాలతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు లు అన్నారు. సోమవారం పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. గత పది ఏళ్లుగా ఉపాధ్యాయ సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని నూతనంగా అధికారం చేపట్టిన ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయులు హక్కులతో పాటు బాధ్యతలు నిర్వహించాలని కోరారు. జనవరి 7 తిరుమలగిరిలో నిర్వహించే సూర్యాపేట జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ పూర్వ అధ్యక్షులు ఆర్ ధన మూర్తి, రాష్ట్ర నాయకులు కె.ఏ మంగ, ఆడిట్ కమిటీ సభ్యులు టి ఏ జనార్ధన్ ,జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చందా శ్రీనివాసరావు, డివిజన్లోని ఐదు మండలాల బాధ్యులు మండవ ఉపేందర్, శ్రీనివాస్, పిచ్చయ్య దస్తగిరి బాబు, శివరామకృష్ణారెడ్డి, బచ్చయ్య, మోతిలాల్, తోడేటి బాబు, నక్క, శ్రీనివాస్, సీనియర్ నాయకులు లింగారెడ్డి, కిషోర్ ,హర్షవర్ధన్ ఖాజా మియా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



జాన్‌పహాడ్ దర్గాలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పాలకీడు

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సారధ్యంలో హుజూర్నగర్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి చెందాలని, పవిత్ర జాన పహాడ్ దర్గాలో నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు తీగల శేసిరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం లో తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు పొంది, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తమ నాయకుడు ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జాన్పాడుదర్గా మరింత అభివృద్ధి చెందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ విజయ వెంకట్, ఇంజమూరి శ్రీకాంత్, బోలిద్దు నాగరాజు, సాయి, కూరపాటి నాగరాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మంత్రి క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాష్ట్ర సివిల్ సప్లై మరియు భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా టిపిసిసి జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ భాష సుబ్బరాజు ఎమ్మెల్యే పద్మావతిని సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరములు సుఖసంతోషాలతో ఉండాలని ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన వారికి అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గేల్లీ రవి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్ కౌన్సిలర్లు ఎరగాని గురువయ్య వై వీరబాబు కారంగుల వెంకటేశ్వర్లు పోతుల జ్ఞానయ్య ముసం సత్యనారాయణ రవి ఎడ్ల విజయ్ పాల్గొన్నారు.

దామోదర్ రెడ్డి ఆశీస్సులతోనే సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-మద్దిరాల



మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏ ఐ సీ సీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి ఆశీస్సులతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రముఖ విద్యావేత్త కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాగెళ్ళి అరుణ్ కుమార్ అన్నారు.నూతన సంవత్సరం పురస్కరించుకొని సోమవారం మహా - బాద్ జిల్లా పెద్దముప్పారం లోని అమ్మ ఒడి ఆశ్రమం లో ని వృద్ధులకు సన్మానించి నూతన సంవత్సర వేడుకలను వృద్ధులతో జరుపుకున్నారు ఈ సందర్భంగా అన్న దానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ బర్పటి ఉపేందర్,పాస్టర్ చార్లెస్,నాయకులు దగ్గుల మల్లయ్య,నల్లాని సందీప్,దగ్గుల యకయ్య మల్లిక్,నాగెళ్ల శ్రీనివాస్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మహాపడిపూజ

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉత్సవమూర్తి అయ్యప్ప స్వామికి అఖండనయ్య అభిషేకం మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా చీకటిమల్ల రాములు ఉపేష్ చారి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ అయితరాములు, ఎల్ల దిలీప్ రెడ్డి, దీపిక, శ్రీరాముడి జంగారెడ్డి, మాధవి, కనకుల హనుమంతరెడ్డి, లహరి గడ్డం బాల్ రెడ్డి, గూడూరు కౌసల్య పాల్గొన్నారు.



ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటా

నవతెలంగాణ-చిలుకూరు

ఎల్లప్పుడు నిరంతరం కార్యకర్తలకు అందుబా టులోనే ఉంటా నని కోదాడ ఎమ్మె ల్యే ఉత్తం పద్మావతి అన్నారు. సోమ వారం మండ లంలోని బేతవోలు గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన కార్యకర్తలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి సేవ చేస్తానని అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలను గెలిపించుకుంటానని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి సర్పంచి వట్టికూటి చంద్రకళ నాగయ్య ఉప సర్పంచ్ బిట్టు అంతయ్య బజ్జూరి ప్రభాకర్ రెడ్డి రెమిడీయాల ఆనందరావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

1969 ఉద్యమకారుల కాలంను పూరించాలి

- బొమ్మిడి లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-సూర్యాపేట



నూతన ప్రభుత్వం స్వీకరిస్తున్న ప్రజా పాలన దరఖాస్తుల్లో 1969 ఉద్యమకారులని తప్పకుండా పూరించాలని ఆ సంఘం తొలితెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం స్థానిక కిరాణ ఫ్యాన్సీమర్చెంట్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన సంఘం ఎగ్జిక్యూటీవ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి తెలంగాణ, మలిదశ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం అభినందనీయం అన్నారు. వృధాప్యంలో ఉన్న తొలి తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత వైద్య సౌకర్యంతో పాటు పెన్షన్, రవాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఉద్యమకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. అనంతరం సంఘం సభ్యులతో పాటు, రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవత్ కిషన్ నాయక్, మహిళ విభాగం నాయకురాలు అర్వపల్లి కన్యకుమారి, హజారి రంగయ్య, ఉన్నం సత్యనారాయణ రావు, పాలవరపు వెంకటేశ్వర్లు, శ్యామల జగదీష్, కొత్త గురువయ్య, మద్ది సుబ్బారావు, కక్కిరేణి వెంకటేశ్వర్లు, కొల్లూరి రామారావు, వంగవీటి సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు ఫ్రెండ్స్‌క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య జన్మదిన వేడుకలు ఆలేరు పట్టణంలో సోమవారం ఫ్రెండ్స్‌క్లబ్ ఆవరణలో అభిమానులు కేక్‌కట్ చేసిఘనంగా నిర్వహించారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాల డైరెక్టర్ ఆడేపు బాలస్వామి, మందుల కృష్ణ, రమేష్, వెంకటేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
మంగళవారం | జనవరి 02. 2024 | www.navatelangana.com

మంత్రి జూపల్లిని కలిసిన ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును హైదరాబాద్‌లోని ఆయననివాసం వద్ద పీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధిపై మంత్రితో చర్చించారు.

ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-వలిగొండరూరల్

నూతన సంవత్సరం సందర్భంగా మత్స్యగిరి ఆలయానికి విచ్చేసిన భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ ముడుపు రంజిత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపిటిసి వనగంటి రమేష్ యాదవ్, జిల్లా నాయకులు జహంగీర్ యాదవ్, సూరి బండారి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-చౌటుప్పల్

నూతన సంవత్సర వేడుకలు మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రజలు స్థానిక దేవాలయాల్లో తెల్లవారుజాము నుండే ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆయా దేవాలయాలు కిటకిటలాడాయి. మహిళలు, యువతులు రంగు రంగుల ముగ్గులను వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఇళ్ల ముందు వేసిన ముగ్గులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆదివారం రాత్రి గత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి స్వాగతంగా ప్రజానీకం సంబరాలు జరుపుకున్నారు. కేకులు కట్ చేశారు. వేడుకల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేరు పట్టణంలో ఆదివారం రాత్రి నూతన వేడుకలు ఘనంగా పట్టణ, మండలంలోని ప్రజలు నిర్వహించారు. పలు రకాల రంగులతో మధ్య రాత్రి 12 గంటల నుండి వివిధ రకాల ముగ్గులు వేసి రంగులతో తీర్చిదిద్దారు. ఇళ్లకు విద్యుత్ దీపాలతో అలంకరించి, పలురకాల డిజైన్ వెలుగులు వచ్చేలా ముస్తాబు చేశారు. యువతీ యువకులు 2023 సంవత్సరానికి వీలుకో వీడ్కోలు పలుకుతూ 2024 సంవత్సరానికి స్వాగతం తెలుపుతూ బాణాసంచా కాల్చి కొత్త సంవత్సరానికి స్వాగతం తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలో, పట్టణమంతా పండగ వాతావరణం నెలకొంది. ప్రజలు ఒకరికొకరు నూతన శుభాకాంక్షలు తెలియజేస్తూ వాట్సాప్‌లలో టెలిఫోన్ల ద్వారా మొబైల్‌ఫోన్ల ద్వారా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 2023 సంవత్సరం వీడ్కోలు సందర్భంగా మద్యం షాపులు, మటన్, చికెన్ దుకాణాలలో రద్దీ కనిపించింది. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, కేక్‌హౌస్‌లు యువత క్యూలైన్ కట్టారు. శీతల పానీయాలు సేవిస్తూ ఎంజాయ్ చేశారు.



వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో

ఆలేరు పట్టణంలో సోమవారం వాసవిపరపతి సంఘము ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు సోమవారం పద్మవతి ఫంక్షన్ హాల్ లో నూతన సంవత్సరం సందర్భంగా వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో పరపతి సంఘము సభ్యులు నూతన సంవత్సర కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఐడియా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంతోష్, నీలా రామన్న, అయిత వెంకటేష్ ,కస్తూరి వెంకటేష్ ,తోట ప్రశాంత్, సముద్రాల రవి, ఎరం బాలచెందర్, బచ్చుమణికంఠ, కొత్తవేరేశం , జిలలు శ్రీను, చందా సాయిబాబా ,కస్తూరి శ్రీను ,నాగబండీ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు

నవతెలంగాణ-రామన్నపేట

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డులో ఉచిత ప్రవేశం కల్పించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయం లో సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం నాయకులు రాసాల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న క్లైంలను వెంటనే పూర్తి చేయాలని, కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందించి, బడ్జెట్ లో కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాసాల రమేష్, గొరిగె ఆది మల్లయ్య, గొరిగే మల్లేష్, దుర్గ నరసింహ, కొల్లూరు నాగరాజు, తరిగొప్పుల వెంకటరెడ్డి, తన్నీరు కృష్ణారావు, నూకల సైదులు, వల్లూరు ఐలయ్య, నాగేశ్వరరావు, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి



నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి కోరారు. మండలంలోని సిరిపురం గ్రామంలో సోమవారం రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామిలు అమలు చెయాలన్నారు. ఎరువులు, పురుగుల మందుకు తెచ్చిన అప్పులు పెనుభారం అవుతుందని రైతు బరోసా ఎకరానికి రూ15వేలు వెంటనే విడుదల చేయాలన్నారు. రబీ సీజన్ ప్రారంభం కావడంతో అప్పులు చేసి మళ్ళీ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. రెండు లక్షల రూపాయల ఋణ మాఫీ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు. మ్యానిఫెస్టోలో పెట్టిన విదంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు దరకు అదనంగా ఐదు వందల రూపాయలు బోనస్ ఇవ్వాలని తెలిపారు. నకిలీ విత్తనాలు, పురుగులమందు అమ్మే వారిని గుర్తించి పిడి యాక్టు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భీమా 59 సం. నుండి 75 సం. పెంచాలని, జిల్లాలోని చిన్న నీటీ వనరులైన దర్మారెడ్డి, పిలాయిపల్లి, బునాదిగిని కాల్వలు పూర్తి చేసి రైతాంగానికి నీరందివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అంబటి సురేందర్ రెడ్డి, బల్గూరి అంజయ్య, అంబటి మల్లారెడ్డి, బీరప్ప, కందుల యాదిరెడ్డి, కూనూరు వెంకటేశం, కూనూరు గణేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీగా సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

మండలంలోని సింగారం గ్రామానికి చెందిన దేవరపల్లి సురేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీగా దేవరపల్లి సురేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి నుండి జిల్లా జనరల్ సెక్రటరీగా నియామక పత్రాన్ని సోమవారం హైదరాబాదులో సురేందర్ రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య డిసీసీ ప్రెసిడెంట్ అండెం సంజీవరెడ్డి పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జెడ్పిటిసి కె నరేందర్ గుప్తా జిల్లా నాయకులు ఎల్లాముల సంజీవరెడ్డి మండల నాయకులకు యూత్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



పూర్ణగిరిలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం నమత్ పల్లి గ్రామంలో పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్ స్వాగతం పలికి , పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ పొత్నక్ ప్రమోద్‌కుమార్, టీపీసీసీ కమిటీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్, శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఉపాసనకులు బత్తిని రాములు గౌడ్, ఆలయ నిర్మాణదాత మొసలి ఉదయ్‌కుమార్‌రెడ్డి, రావిసురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మట్ట పారిజాత శంకర్ బాబు, ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ, వీరవెల్లి సర్పంచ్ తంగెనపల్లి కల్పన శ్రీనివాస చారి, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జమీరుద్దీన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే




నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ జన్మదిన పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం జమీరుద్దీన్ కు శాలువా కప్పి, కేక్ కట్ చేయించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, జింకల ప్రభాకర్, గుత్తా నరసింహారెడ్డి, మందడి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు మాడూరి జ్యోతి రామచంద్రరావు, పూస బాలమణి బాల నరసింహ, రామిణి రమేష్, మహమ్మద్ నాసర్, మహమ్మద్ రెహన్, గోదాస్ పృథ్వీరాజ్, గోదాసు భాస్కర్, సాల్వేర్ లింగం, పల్లెపు రవి, కొత్తపెల్లి అబ్రహం కుమార్, మోటే రమేష్, గొలుసుల ప్రసాద్, బట్టే సంతోష్ కుమార్, గోదాసు శీను, గురుకు శివ, మొహమ్మద్ జానీ, మహమ్మద్ అజార్, మహమ్మద్ రిజ్వాన్, గోవర్ధన్ లవణం, సాయి, మోటే క్రాంతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో ఆరుగ్యారంటీ పథకాల అమలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆరు గ్యారంటీ పథకాల అమలు చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ వీర మల్లయ్య అన్నారు. మండలంలోని కొలనుపాక గ్రామంలో సోమవారం మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా అభివృద్ధి శరవేగంగా జరిగేందుకు ప్రభుత్వం పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకు సమన్వయంతో అధికారులతో ప్రణాళిక రూపొందిస్తుంది అన్నారు. గత ప్రభుత్వం నియంత పోకడలకి పోయిందని ఆరోపించారు. 6 గ్యారంటీ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు వివిధ శాఖల అధికారుల ప్రజలకు వస్తున్నారని తెలియజేశారు.



ఉచిత కంటి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని గౌస్ నగర్ గ్రామం నుండి నల్ల మాస చంద్రయ్య , పాక యాదయ్య , బండ ఐలమ్మ, బొక్క సత్తిరెడ్డి , (ఏదుళ్ళగూడెం నుండి వచ్చి మీ గ్రామంలోనే ఉంటున్నారు కూతురు దగ్గర) పాక కొమురయ్య, నల్లమాసు లక్ష్మమ్మ లకు ప్రత్యేకమైన బస్సులో గ్రామానికి వచ్చి రక్త పరీక్షలు మిగతావి అన్ని చేసి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా హైదరాబాదుకు తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి నట్లు నిర్వాహకులు డాక్టర్ ఉమాశంకర్ తెలిపారు. వారికి కావాల్సిన భోజనం, వసతి కల్పించి, వారికి నల్ల అద్దాలు, చుక్కల మందులు పూర్తిగా ఉచితంగా ఇవ్వడం జరిగింది, ప్రస్తుతం వీళ్ళు మా ఆస్పత్రిలోనే ఉన్నారు. వీరిని మంగళవారం మళ్లీ మీ గ్రామంలో విడిచి పెట్టడం జరుగుతుంది, క్యాంపు కోసం సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.



ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని సోమవారం హైదరాబాదులో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . ఆయన వెంట ఆయన కుమార్తె కీర్తి రెడ్డి, కుమారుడు శ్రీరామ్ రెడ్డి ఉన్నారు.



శ్రీకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన రంగయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పాడి రైతుల వృద్ధి కొరకు నార్ముల్ మదర్‌డైరీ పాలసేకరణలో, బర్రె పాలకు 2 రూపాయలు, ఆవుపాలకు 3 రూపాయలు చొప్పున పాడి రైతుల కొరకు ధర పెంచిన నార్మల్ మదర్ డైరీ చైర్మన్, లింగాల శ్రీకర్ రెడ్డికి పాడి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మండలంలోని గుండ్లగూడెం శ్రీకృష్ణ పాల సంఘం చైర్మన్ మైదం రంగయ్య సోమవారం తెలిపారు. చైర్మన్ ని మర్యాదపూర్వంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పాడి రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్న లింగాల చైర్మన్ శ్రీకర్ రెడ్డికి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు.

పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో నూతన నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భువనగిరి ఏసిపి వెంకట్ రెడ ఆధ్వర్యంలో భువనగిరి డివిజన్ పరిధిలోని సీఐలు ఎస్సైలు పుష్పగుచ్చాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పచ్చల కట్ట సోమేశ్వరాలయ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ మత్స్యగిరి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయంలో నూతన సంవత్సర సందర్భముగా స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ పండితులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్ బాబు స్వామివారి మెమొంటో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు.



శ్రీ మత్స్యగిరి ఆలయానికి పోటెత్తిన భక్త జనం

శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయానికి సోమవారం నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, వైస్ ఎంపీపీ బాత రాజు ఉమా బాల నర్సింహా, డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, ప్రోత్నక్ ప్రమోద్ కుమార్, బోళ్ల లలిత శ్రీనివాస్, తుమ్మల యుగంధర్ రెడ్డి , పాశం సత్తి రెడ్డి,కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి, చెగురి మల్లేశం, బెలిద నాగేశ్వర్ ,పసల విజయ్, కుందారపు కొమురయ్య కొత్త వెంకటేశం, చిలుగురి సత్తిరెడ్డి, గరిసె రవి, కాసుల వెంకన్న, వెలిమినేటి సురేష్, కంకల కిష్టయ్య, వెల్మినేటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీకి టెంటు సామాగ్రి బహుకరించిన కోయ మధు : నవ తెలంగాణ రాజాపేట: రాజపేట గ్రామంలో 6వ,వార్డ్ లో ఎస్. సి కాలనిలో వార్డు సభ్యులు కోయ మధు కాలనీ కి 50,000 రూపాయల విలువైన టెంట్ సామగ్రి సోమవారం బహుకరించారు. ఈ కార్యక్రమంలో కోయ ఉపేందర్, పేదోళ్ల ప్రభాకర్, కోయ జాన్, రమేష్,సగ్గు అంజి,కోయ రాజు ,కమలాకర్, యాకుబ్ ,భాగ్య, నాగమ్మ, జన్నమ్మ, పోచమ్మ, బాల్ నర్సమ్మ , లచ్చమ్మ, కరణ్ కాలనివాసులు పాల్గొన్నారు.కోయ మధును పలువురు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

అర్బన్ కాలనీలో రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు అర్బన్ కాలనీలో రామాలయం నిర్మాణం కోసం సోమవారం భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం పూజారి నాగరాజు శర్మ సమక్షంలో జరిగింది. రామాలయ నిర్మాణానికి పారిశ్రామికవేత్తలు వివిధ రాజకీయ నాయకులు వార్డు ప్రజలు ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రామాలయం శంకుస్థాపన కార్యక్రమంలో మామిల్లగూడెం మాజీ సర్పంచ్ గుజ్జుల జనార్దన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దండెంపల్లి సత్తయ్య, 11వ వార్డు పెద్దలు కంకణాల నాగిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, సరోజ, దండెంపల్లి వెంకన్న, మక్కపల్లి అంజయ్య, దొడ్డి నరసింహ, దాసరి శంకర్, జిల్లా సంతోష్,ఆలయ నిర్మాణ సభ్యులు ముడిగా సైదులు, శ్రీశైలం, మల్లేష్, శ్రావణ్ కుమార్, నిరంజన్, శబరి కృష్ణారెడ్డి, నరసింహ, దండెం పల్లి సుధాకర్, బెజవాడ భాస్కర్, బొడిగ జానయ్య, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు కమిషనర్ న్యూఇయర్ విషెస్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నూతన సంవత్సరం 2024 ను పురస్కరించుకొని సోమవారం నల్లగొండ మున్సిపల్ కమిషనర్ కే. వెంకటేశ్వర్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కలిసి పూలమొక్క ఇచ్చి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

వెల్లివిరిసిన న్యూ ఇయర్ వేడుకలు

- జిల్లావ్యాప్తంగా ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.
- ప్రతి ఒక్కరూ జిల్లా ప్రగతికి పాటు పడాలి: ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్
- ఇంఛార్జి జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ఉద్యోగ సంఘాలనాయకులు, ప్రజలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నూతన సంవత్సరం సందర్భంగా నూతన, వినూత్న ఆలోచనలతో జిల్లా అభివృద్ధి, ప్రగతికి కృషి చేయాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. నూతన ఉత్సాహంతో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ



నల్గొండ కలెక్టరేట్..

పథకాలు అమలు చేస్తూ జిల్లాను ప్రగతి పథంలో నిలుపాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఆంగ్లసంవత్సరాది నూతన సంవత్సరం2024 సందర్భంగా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అధికారులు, రెవెన్యూ సంఘాలు, టీఎన్జీవోస్ ఉద్యోగ సంఘాలు, జిల్లా పాలన అధికారులకు, జిల్లా ప్రజలు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా రెవెన్యూ, పలువురు జిల్లా అధికారులు కేక్ కట్ చేసి పూల బొకేలు, మొక్కలు అంద చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్ డి ఓ రవి,మిర్యాలగూడ ఆర్డిఓ చెన్నయ్య, జడ్పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ పి.శ్రీనివాస్,డిపిఓ విష్ణువర్ధన్, ఎస్సి.కార్పొరేషన్ ఈడి.ఎల్.శ్రీనివాస్, బిసి.అభివృద్ధి అధికారి ఖాజా నజీం అలీ, డిఆర్డిఓ కాలిందిని, గనులు, భూ గర్భ శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్ రావు, డిడబ్ల్యుఓ కృష్ణ వేణి, కలెక్టరేట్ ఏవో



నల్గొండ కలెక్టరేట్.. అర్బన్ కాలనీలో..

మోతిలాల్, టిఎన్జిఓ.సంఘం అధ్యక్షులు శ్రావణ్, ఎంపిడిఓ.లు, అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ కాలనీలో నూతన సంవత్సర వేడుకలు..

నల్గొండ పట్టణంలోని 11వ వార్డు అర్బన్‌కాలనీలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ గత సంవత్సర జ్ఞాపకాలను నెమరు వేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి



నకిరేకల్‌లో..

చేయాలని కోరారు. 2024 సంవత్సరంలో అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో అర్బన్ కాలనీ వాసులు మల్లెపల్లి శివ, జిల్లా సంతోష్ కుమార్, సాయి, లక్ష్మణ్, మల్లేష్,



నకిరేకల్‌లో..

అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్:

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశమును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో పొంగులేటి

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో జరిగిన వేడుకలలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నూతన సంవత్సరంలో ప్రజలు



పెద్దవూరలో..

సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్డు పంపిణీ

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తాటికల్ గ్రామ శివారులోని లయన్స్ క్లబ్ వృద్ధాశ్రమంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం వృద్ధులకు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు అంతకుముందు లయన్స్ క్లబ్, లయన్స్ సెంటినీయల్, లైన్స్ క్లబ్ నవ్య ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మొదటి అంతస్తు భవనానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నూతన దర్వాజను ప్రతిష్టించారు. అనంతరం వేముల వీరేశం ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ట్రస్టు చార్టర్ ప్రెసిడెంట్ పూర్వ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ వై. మోహన్ రెడ్డి, చారిటబుల్ ట్రస్ట్



చింతపల్లి..

అధ్యక్షుడు బొల్లం కృష్ణమూర్తి, లయన్స్ క్లబ్ నకిరేకల్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ ,పూర్వ అధ్యక్షులు బాణాల రామ్ రెడ్డి ,పోతుల రాములు ,ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ నెమరుగముల రామ్మోహన్రావు, సెక్రటరీ ఎల్లప్ప రెడ్డి యాదగిరి రెడ్డి, ట్రెజరర్ కందాల లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర:

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం లో పలు గిరిజన వసతి గృహాల్లో సోమవారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దవూర మండలకేంద్రం లోని ఆశ్రమపాఠశాల, తిరుమలగిరిసాగర్ మండలకేంద్రం లో గిరిజన బాలుర వసతి గృహంలో, అనుముల మండలం కేంద్రం ఇంటర్ పోస్టు మెట్రిక్ వసతి గృహం లోనూతన సంవత్సరవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా ఏ టి డబుల్యూఓ లక్ష్మారెడ్డి ముఖ్య అతిదిగా హాజరై కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సవేడుకలు ఎలా జరుపు కున్నారో అదేవిధంగా పదవ, ఇంటర్ విద్యార్థులు అత్యదికంగా రిజల్ట్ సాధించాలని సూచించారు. మంచి క్రమశిక్షణతో చదువి మీరు చదివిన పాఠశాలకు, తల్లి దండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలాజీ నాయక్, వార్డెన్ బాలకృష్ణ పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్

నల్గొండ టౌన్:

నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఈ కొత్త సంవత్సరం మొత్తం ప్రతి రోజు ఒక పండుగగా జరుపుకోవాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కటికం సత్తయ్య గౌడ్, చీర పంకజ్ యాదవ్, కనగల్ ఎంపీపీ కరీంపాషా, వైస్ ఎంపీపీ వెంకట్ రెడ్డి, కనగల్ మండల అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, ఐతగోని యాదయ్య, నల్లగొండ మండల అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కౌన్సిలర్ ఊట్కూరి వెంకట్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రీ, రంజిత్, నాయకులు రావుల శ్రీనివాస్ రెడ్డి సందినేని జనార్దన్ రెడ్డి, జాఫర్, కందుల లక్ష్మయ్య, వంటల అవినాష్, నాగేందర్ సహా జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్..

చిట్యాలటౌన్:

నూతన సంవత్సరం సందర్భంగా చిట్యాల లోని కెనరా బ్యాంక్ వెనుక ప్రియానగర్ లో ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు చిన్నారులు కోలాటం ప్రదర్శన, సినిమా పాటలకు నృత్యాలు అలరించాయి నూతన సంవత్సరం 2024 స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి వేడుకలు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి హాజరై కేకునుకట్‌చేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలను ప్రారంభించారు. కాలనీవాసులు ఎస్ఐతో పాటు వేడుకల్లో పాల్గొన్నవారు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై రవిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంగ మల్లయ్య, ముద్ద గోని శ్రీనివాస్, కాచం వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, శేష గాని జానయ్య, నడిగోటి అంజయ్య, బండ వెంకట్ రెడ్డి, రేగొండ వేణుమాధవ్, ఏనుగు గోవర్ధన్ రెడ్డి, గోపీకృష్ణ, ఇంద్రకళ, పద్మ, లలిత, చక్రమ్మ, సునీత, కమల, అలివేలు, ధనలక్ష్మి, అనూష, నవ్య కాలనీవాసులు పాల్గొన్నారు.

చింతపల్లి

నూతన సంవత్సర సందర్భంగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కు తన నివాసంలో నూతన సంవత్సర సందర్భంగా శాల్వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వర్కింగ్ ప్రెసిడెంట్ గుంద్రంపల్లి నర్సిరెడ్డి, దొంతం సంజీవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఎరుకలి వెంకటయ్య గౌడ్, జిల్లా నాయకులు అశోక్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నవ తెలంగాణ దినపత్రిక 2024 క్యాలెండర్‌ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆ సంస్థ రీజినల్ మేనేజర్ పుప్పల మట్టయ్య, బీసీ కార్పొరేషన్ మాజీచైర్మెన్ పూజర్ల శంబయ్య, జర్నలిస్ట్ ఎండి సాదత్ అలీతో కలిసి నకిరేకల్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా ప్రచురించే పత్రికల్లో నవతెలంగాణ అగ్రస్థానంలో ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు యాసారపు లక్ష్మీ శ్రీను, చేగోని రజిత, పల్నాటి పావని శ్రీనివాస్ రెడ్డి, గాజుల సుకన్య, బట్టు ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-చింతపల్లి



కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్లో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని అమలు చేసి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందేలా చేయాలని బిజెపి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య అన్నారు. సోమవారం ఆయన నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా చర్చిలో పాల్గొని ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాల మాదిరిగానే, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేద ప్రజల పై వరాల జల్లు కురిపించి, ప్రజల నడ్డి విరుచొద్దని అన్నారు. అధికారంలోకి రాగానే 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని చెప్పి, సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పారని గత బి ఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి, వేల మంది రైతులకు రుణమాఫీ వర్తించలేదని, రుణమాఫీ కొందరికే వర్తిస్తే ఎలా అని ఎద్దేవ చేసినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన తర్వాత రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అని ఎలా ప్రకటన చేస్తారని వారన్నారు. 6 గ్యారెంటీలలో ఎక్కడ రాజకీయ దురుద్దేశం లేకుండా అధికారులు ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పనిచేయాలని వారన్నారు. వృద్ధులు వితంతువులు వికలాంగులకు ఇంతవరకు ఆసరా పెన్షన్ రాక గగ్గోలు పెడుతున్నారని, 6 గ్యారంటీలలో త్వరగా ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని వారు కోరారు. వారి వెంట శ్రీను, రాజు, రమేష్ ఉన్నారు.



నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నవతెలంగాణ 2024 క్యాలెండర్‌ను సోమవారం చిట్యాల మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవతెలంగాణ దినపత్రిక అనునిత్యం ప్రజా సమస్యలను ప్రచురిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కౌన్సిలర్లు బెల్లీ సత్తయ్య, కోనేటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జడల చిన్న మల్లయ్య యాదవ్, మేడిశెట్టి ఉమాశంకర్, గంట శ్రీనివాసరెడ్డి, జంపాల వెంకన్న, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, నవతెలంగాణ విలేకరి చెరుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



లిటిల్ సోల్జర్స్ ఆధ్వర్యంలో సాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

ఆంగ్ల నూతన సంవత్సరంలో నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు నిరుపేద కుటుంబానికి సహాయ వితరణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల నుంచి వెళితే సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్లూరు గ్రామానికి చెందిన నీరుడు భాస్కర్, భార్య కవిత అనారోగ్యంతో మృతి చెందడంతో వారి పిల్లలు ముగ్గురు అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ ప్రతినిధులు 100కేజీల బియ్యం, నిత్యవసరాలు, బ్లాంకెట్లు, స్వెటర్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేష్ మాట్లాడుతూ మేము కొంతమంది వాట్సఅప్ గ్రూప్‌లో ఏర్పడి గత మూడేళ్లుగా ప్రతినెల రూ.200 డొనేట్ చేస్తూ వచ్చిన డబ్బులతో ఆపదలో ఉన్న వారికి సహాయం అందిస్తున్నామని చెప్పారు. సహాయం అందజేసిన ఫౌండేషన్ ప్రతినిధులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నాటి నరేష్, పులిరాజు, బాలు, మైసయ్య, నర్సింహ, సాయి కుమార్ పాల్గొన్నారు.

బొలేరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-దేవరకొండ



బొలేరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం అర్ధరాత్రి దేవరకొండ పట్టణ శివారులో చోటుచేసుకుంది. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి కి చెందిన గంజి శ్రీనివాస్(42) మోటార్ సైకిల్ పై దేవరకొండ నుండి కొండమల్లేపల్లికి వెళుండగా ,పట్టణ శివారులోని పెద్ద దర్గా సమీపంలో మల్లెపల్లి నుండి దేవరకొండ వైపు వస్తున్న బొల్లేరా వాహనం ఢీకొనగా గంజి శ్రీనివాస్ తీవ్ర గాయాలయి అక్కడే మృతి చెందాడు. మృతుని భార్య ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే వీరేశంకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వుప్పల సంతోష్, కమిటీ సభ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



మృతుని బంధువులకు అన్నదానం

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పొట్టేవాని తండ గ్రామపంచాయతీలో రమావత్ జిజ్జా వయసు (89)అనారోగ్యం తో సోమవారం మృతి చెందారు.వారి అంత్యక్రియలో కడసారి చూపు చూసేందుకు వచ్చిన బంధు మిత్రులకు పులిచెర్ల ఆడబిడ్డ భారతీయ జనతా పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కంకణాల నివేదిత దాదాపు 150 మందికి తన ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షుడు హరిబాబు శ్రీకాంత్, నాగేశ్వరరావు, కోటేష్, సికిందర్, నాగేష్, మరియు బంధువులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రభుత్వ పాఠశాలలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బలోపేతం చేయాలని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యారంగం వివక్షకు గురి కావడంతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య దూరమైందన్నారు. నూతన ప్రభుత్వం పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతలకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో జి.నాగమణి, పెరుమాళ్ల వెంకటేశం, బక్కా శ్రీనివాసచారి, అరుణ, శేఖర్‌రెడ్డి,



రామలింగయ్య, శ్రీనివాస్‌రెడివ్వ, నర్సింహా, యాదగిరి. సైదులు, గిరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

- నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం
- ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్



నవతెలంగాణ-చండూరు

స్థానిక గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు చండూరు మున్సిపాలిటీ పరిధిలో నూతన సంవత్సరమును పురస్కరించుకొని జనవరి 01 వ తేదీన గాంధీజీ ఫౌండేషన్ ను స్థాపించి మొదటి కార్యక్రమంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలో కుమారులు, కూతుళ్ల లేకుండా, పనికి వెళ్లడానికి ఆరోగ్యం సహకరించని 20 మంది నిరుపేదలను ఎన్నుకొని వారికి ఒక్కొక్కరికి 1000/- రూపాయల నిత్యావసర సరుకుల చొప్పున, ప్రతినెల 01వ తేదీన, మొత్తం 24 నెలలు ఇస్తామని తెలిపి, ఈదిశగా సోమవారం మొదటి నెల సరుకులనుబాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో, మా కుటుంబ సభ్యులమంతా కలిసి తీసుకున్న నిర్ణయమని, భవిష్యత్తులో గాంధీజీ ఫౌండేషన్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు పేద ప్రజలకు చేరుతాయని, గాంధీజీ ఫౌండేషన్ పేద ప్రజలకు ఆశాజ్యోతి గా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ కారింగు కళా రామ్మూర్తి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, శిరంశెట్టి శ్రీధర్ బాబు, సంకోజు బ్రహ్మం, రావిరాల గణేష్, రావిరాల రమేష్, భీమనపల్లి శేఖర్, భూతరాజు వేణు, గండూరి జనార్దన్, ఇరిగి వెంకన్న, ఇరిగి చరణ్, మందడి శంకర్ రెడ్డి, నల్ల సత్యం, చిట్టిపోలు మహేష్ ,సాదక్, గండూరి నరసింహ, వడ్డేపల్లి భాస్కర్, వేణు, శంకర్, అక్బర్, జాల వెంకన్న, దోటి శివ, బోడ వెంకటేశం, రావిరాల రాజు, ప్రవీణ్, పాండు, భాస్కర్, అశోక్, సంతోష్, చెరుపల్లి సాయి, చెనగాని కిరణ్, రాజు, బోడ విజయ్, బోడ యాదయ్య బొమ్మగాని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
మంగళవారం | జనవరి 02, 2024 | www.navatelangana.com

నివాళులర్పించిన బీర్ల అనిత



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని తూముకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు మేకల సతీష్ లిఫ్ట్ మెకానిక్ గా పనిచేస్తాడు.వృత్తిలో భాగంగా ఆదివారం ఉదయం హైదరాబాదులో ఎల్లారెడ్డిగూడెం పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు పదవ అంతస్తు నుండి జారిపడి మృతి చెందారు. సోమవారం విషయం తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి అనిత అతడి మృతి దేహనికి నివాళులర్పించి వారి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు.

గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామానికి యాదగిరిగుట్ట డిపో, జనగామ డిపోల నుండి ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ సర్పంచ్ నవ్య శోభన్ బాబు సోమవారం ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం మొదటి హామీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం ప్రవేశపెట్టగా, మహిళల, ప్రయాణికుల సౌకర్యార్థం ఆలేరు మండలం నుండి గుండ్ల గూడెం, పటేల్ గూడెం, శివ లాల్ తండా, శ్రీనివాసపురం గ్రామాలు కలుపుతూ రాఘవాపురం , కొలనుపాక గ్రామాలను కలుపుతూ ఆలేరుకు బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. యాదగిరిగుట్ట నుండి, ఆలేరు శ్రీనివాసపురం మీదుగా సిద్ధంకి ఎల్లంల మీదుగా జనగాం కు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.



నవతెలంగాణ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నూతన సంవత్సరం 2024 ను పురస్కరించుకొని నవతెలంగాణ దినపత్రిక జిల్లా కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నవతెలంగాణ దినపత్రిక నల్గొండ రీజియన్ డెస్క్ ఇన్‌చార్జ్ చిలుకూరి వరుణమ్మ కేక్‌కట్ చేశారు. ఈ వేడుకల్లో రీజినల్ మేనేజర్ పుప్పల మట్టయ్య, సబ్ ఎడిటర్ రామ్మూర్తి, కార్యాలయ అకౌంటెంట్ యన్ గిరి కార్యాలయ క్లర్క్ పుప్పల పుష్పలత, జర్నలిస్ట్ ఎండి. సాదత్ అలీ, ఆపరేటర్ యన్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుంభంను సన్మానించిన ఎస్సై ప్రభాకర్

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లో నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సోమవారం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పెండ్యాల ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్యాంసుందర్ రెడ్డి తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అలుపెరుగని ఉద్యమ కవి వేణు సంకోజు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్లగొండ సాహిత్యానికి, తెలంగాణ ఉద్యమానికి ప్రముఖ కవి వేణు సంకోజు చేసిన సేవలు ఎనలేనివని మున్సిపల్ కౌన్సిలర్ మారగోని నవీన్ గౌడ్ అన్నారు. ప్రముఖ సాహితీవేత్త తెలంగాణ ఉద్యమకారులు, రాష్ట్ర ప్రభుత్వ దాశరథి పురస్కార గ్రహీత వేణు సంకోజు జన్మదిన వేడుకలకు సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నల్లగొండ నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ సాహిత్యంలో కొత్త తరాన్ని ప్రోత్సహించడంలో వేణు సంకోజు ఎల్లప్పుడూ ముందుంటారు అన్నారు. సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ మాట్లాడుతూ కవిగా కథకుడిగా విమర్శకుడిగా వక్తగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా తెలుగు సాహిత్యానికిఅమూల్యమైన సేవలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాగర్ల సత్తయ్య, నన్నూరి రామ్ రెడ్డి, ఆర్ కే ప్రదీప్, తెలంగాణ విద్యావంతుల వేదిక నల్గొండ జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు, కాసరాజు రామకృష్ణతదితరులు పాల్గొన్నారు.

పైలాన్ శివాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని శివాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు 10వార్డు కౌన్సిలర్ తిరుమలకొండ మోహన్‌రావు, ఆమె కుమార్తె 8వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సుధాకర్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి యేడాది నూతన సంవత్సరం జనవరి 1వ తేదీన శివాలయంలో అభిషేకం నిర్వహించి అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలు ఉండాలని శివుని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామకృష్ణ, రంగారెడ్డి, పగడాల నాగరాజు, ఉంగరాల శ్రీను, పరమేష్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

వామ్మో.. వయ్యారిభామ...!

నవతెలంగాణ-నల్లగొండటౌన్

వయ్యారిభామ...ఇది అత్యంత ప్రమాదకరమైన కలుపు మొక్క. సాగుభూమిలోనే కాకుండా ఖాళీ స్థలాల్లో ఎక్కడచూసినా కనిపించే ఈ మొక్క ఇటు పంటలే కాదు, అటు పాడి పశువులు, మనుషుల ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం చూపిస్తున్నది. దున్నినా, పీకేసినా నశించకుండా వేల ఎకరాలకు వేగంగా విస్తరిస్తుండడంతో నత్రజని స్థిరీకరణ తగ్గి పంటల దిగుబడి క్రమేపీ క్షీణిస్తున్నది. దీన్ని నివారించేందుకు రసాయనాలు చల్లాలంటే ఎకరానికి రూ.3వేలు ఖర్చుచేయాల్సి రావడం చిన్న, సన్నకారు రైతులకు కష్టమవుతున్నది. అయితే పూతకు రాని దశలోనే ఈ మొకలను నిర్మూలించడమే శాశ్వత పరిష్కారమని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

> కలుపు మొక్కల్లో అత్యంత ప్రమాదకారి
> వేల ఎకరాల్లో వేగంగా విస్తరణ
> పంటల దిగుబడి, పాడి పశువులపైనా ప్రభావం
> మనుషుల్లో ఊపిరితిత్తులు, చర్మవ్యాధులు సోకే ప్రమాదం
> ఇబ్బంది పడుతున్న రైతులు..
> పూత దశలో నిర్మూలిస్తేనే మేలు

అమెరికా పుణ్యమే..

వయ్యారిభామ మొక్క 1975లో మనదేశంలో మొదటిసారి మొలిచింది. ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్న మన దేశం అమెరికా నుంచి మేలు రకమైన గోధుమ విత్తనాలను దిగుమతి చేస్తున్నది. అమెరికా కంపెనీలు అక్కడినుంచి గోధుమ విత్తనాలను పంపేటప్పుడు ఉద్దేశపూర్వకంగానే వయ్యారిభామ విత్తనాలను కలిపి పంపించారు. అప్పుడున్న పరిస్థితుల్లో మన దేశంలో నాణ్యతాపరమైన నియంత్రణ చర్యలు అందుబాటులో లేవు. మన దేశానికి వచ్చిన వయ్యారిభామ విత్తనాలు గోధుమలతో పాటు విస్తారంగా సాగయ్యాయి. కొద్ది కాలంలోనే ఈ మొక్క విపరీతంగా విస్తరించింది. ఒక వయ్యారిభామ మొక 30వేల విత్తనాలను ఉత్పత్తి చేస్తుంది. మొక ఉన్న చోటు నుంచి గాలితో కిలోమీటర్ల దూరంలోని కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తాయి. వరి మినహా అన్ని పంటల మధ్యలోనూ పెరుగుతుంది. వయ్యారిభామ మొకలు వేగంగా పెరుగుతాయి. పూతకు రానిదశలోనే ఈమొక్కలను నిర్మూలిస్తేనే దీన్నిశాశ్వతంగా లేకుండా చేయవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

వయ్యారిభామ(పార్తీనియం హిస్టిరోఫోరస్) ప్రమాదకర కలుపు మొక రైతులను ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా దెబ్బతీస్తున్నది. ఎక్కడ ఖాళీ జాగ ఉన్నా ఈ మొక్క ఉంటున్నది. దున్నినా, పీకి పారేసినా ఈ మొక్క నశించడం లేదు. సాగు భూముల మధ్యలో ఉండే గెట్లపైనా ఎక్కువగా మొలుస్తున్నది. ప్రతి సాగుభూమిలోనూ ఈ మొక్కలు ఉంటున్నాయి. పడావు భూముల్లో తీవ్రంగా ఉంటున్నది. వయ్యారిభామ కలుపు మొక్కను వ్యవహారికంగా కాంగ్రెస్ గ్రాస్ అని పిలుస్తారు. ఈ కలుపుమొక రోజురోజుకూ కొత్త భూముల్లోనూ విపరీతంగా విస్తరిస్తున్నది. కొద్దిపాటి పదను ఉన్నా ఈ మొక్క బాగా పెరుగుతుంది. దీన్ని నివారించి పంటలను కాపాడుకునేందుకు రసాయన మందుల కోసం ఎకరానికి రూ.3వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తున్నది. ఖర్చు చేయలేని చిన్న, సన్నకారు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వయ్యారిభామ ఉన్న భూముల్లో నత్రజని స్థిరీకరణ తగ్గి పంటల దిగుబడి క్రమంగా తగ్గిపోతుంది. వయ్యారిభామ మొక్క



మనుషుల ఆరోగ్యంపై, పంటలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. మనుషులకు ఊపిరితిత్తులు, చర్మవ్యాధులు సోకుతాయి. ఇండ్ల పెరడు, ఆటస్థలాల్లో ఈ మొకలు విపరీతంగా ఉండడంతో చిన్నపిల్లలు సైతం ఈ వ్యాధుల బారినపడుతున్నారు. వయ్యారిభామ మొక మనుషులకు, జంతువులకు అత్యంత ప్రమాదకారి అని ఈ విత్తనాలు మన దేశానికి వచ్చిన కొద్దిరోజులకే శాస్త్రవేత్తలు గుర్తించారు. వయ్యారిభామ వల్ల మనుషులకు కళ్ల మంట, విషజ్వరం, చర్మ, ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయని తెలిపారు. పాడి పశువులు ఈ మొకను తింటే పాల ఉత్పత్తి తగ్గిపోతుంది.

ప్రమాదకరమైన మొక్క.

వయ్యారిభామ అత్యంత ప్రమాదకరమైన కలుపు మొక. మొక్కల పువ్వులోని పరాగ రేణువులు గాలి ద్వారా మనుషుల ముక్కుల నుంచి ఊపిరితిత్తులకు చేరుతాయి. ఈ మొక్కతో పంటలకు చాలా తెగుళ్ల వస్తాయి. ఒక మొక్క నుంచి ఒకేసారి లక్షల సంఖ్యలో విత్తనాలు వస్తాయి. గాలితోనే కొత్త ప్రాంతాలకు విస్తరిస్తుంది. ఈ మొక్కను నేరుగా చేతితో ముట్టుకోవద్దు. ఇప్పటికే ఇది అదుపు చేయలేనంతగా విస్తరించింది. కొందరు, కొన్నిచోట్ల నిర్మూలిస్తే ఫలితం ఉండదు. ఒకేసారి క్రమపద్ధతిలో నిర్మూలిస్తే ఈ మొక్కలు శాశ్వతంగా అంతరించిపోతాయి. చాలామంది రైతులు జనవరి తర్వాత వయ్యారిభామ మొక్కలను పీకి మంటపెడతారు. దీని వల్ల ప్రయోజనం ఉండదు. పీకి పక్కన వేసినా అక్కడ విత్తనాలు పోగవుతాయి. పూతకు రాక ముందు మొక్కలను పీకి కాల్చి వేయాలని వ్యవసాయ అధికారులుచెప్పుకొస్తున్నారు.



సాయిబాబా మందిర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా మందిర నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కాసం లింగయ్య, ప్రధాన కార్యదర్శి బొల్లం సత్తయ్య యాదవ్, వనమా వెంకటేశ్వర్లు ముప్పారపు శ్రీనివాస్, తొణుపునూరి రాంబాబు, బండారు వేణుగోపాల్, గోలి మంజుల, కందాల శోభారాణి, ఉప్పల వెంకటరమణ, రామచొక్కం, శ్రీనివాస్, ఆచారి, రఘునందన్, గాజుల సుకన్య, పూజర్ల శంభయ్య లింగాల వెంకన్న , పన్నాల రాఘవరెడ్డి పాల్గొన్నారు.

టెలికం అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా రమణగోని శంకర్



నవతెలంగాణ-చౌటుప్పల్

టెలికం అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, గ్రామ మాజీ సర్పంచ్ రమణగోని శంకర్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ కేంద్ర నాయకత్వం ఆదేశాలు జారీ చేసింది. గత 30 సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి నిరంతరం పనిచేస్తున్న ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం బోర్డు మెంబర్‌గా నియమించింది. లింగోజిగూడెం గ్రామానికి శంకర్‌తోపాటు ఆయన సతీమణి రమణగోని దీపిక సైతం సర్పంచుగా పని చేశారు. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ బీజేపీ ఉపాధ్యక్షునిగా రమణగోని శంకర్ కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల



నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈసారపు యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు, ఆలేరు ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కాలువతో ఎమ్మెల్యే బీర్లు ఐలయ్యను యాదగిరిలను సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు, జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షుడు ముదిగొండ శ్రీకాంత్, ఓబీసీ పట్టణ అధ్యక్షుడు పోరాళ్ల సతీష్, మైళ వెంకటేష్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'ప్రజాపాలన'తో ప్రజలకు మేలు

- జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సిరెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ప్రజా సంక్షేమ నిమిత్తమై ప్రజా పాలన కార్యక్రమం కింద దరఖాస్తులను స్వీకరించటం జరిగిందని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సిరెడ్డి అన్నారు. మండలంలోని సోమవారం విలేకరుల సమావేశంలో ముందుగా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అనంతరం వారు మాట్లాడుతూ... ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల అమలు దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ఈ ప్రజా పాలన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా సామాన్య ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని,పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నిటిని ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, గోపికృష్ణ, జమీల్, కలీం, ఉపేందర్, రాజు, శ్రవణ్ కుమార్, బాలకృష్ణ, నరసింహ, మధు, వినోద్ కుమార్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరుపయోగంగా క్రీడా ప్రాంగణం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం ముస్త్యాల పెల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన తెలంగాణ క్రీడ ప్రాంగణం నిరుపయంగా మారిందని సీపీఐ(ఎం) భువనగిరి మండల కార్యదర్శి దయ్యాల నరసింహ అన్నారు. సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో క్రీడాప్రాంగణాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందులో కంపచెట్లు, ముళ్ళు, చెత్త, రాళ్ళ ,పలిగిన సీసాలు నిండి ఉండడంతో క్రీడాకారులు, విద్యార్థులు, గ్రామస్తులు ఆడుకోలేక ఇబ్బందులు పడుతున్నారు కావున గ్రామపంచాయతీకి గ్రామ అధికారుల దృష్టికి ఎన్నోసార్లు చెప్పిన గాని ఫలితం లేకుంట పోయింది కావున ఇప్పటికైనా మండల అధికారులు గ్రామపంచాయతీ పరిశీలన వేసి షాపు ఏసి ఆడుకునేటట్టుగా చీరలు చేపట్టాలని నరసింహ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి కళ్లెం లక్ష్మీ నరసయ్య, పసనాది పరమేష్ ,బాబు,కిష్టయ్య లక్ష్మయ్య ,చంద్రయ్య, మధు ,శేషన్ సల్మాన్ ,చంద్రయ్య, రాజు గంధమాల రమేష్ ,వడ్డే జగదగ్ని, చిట్యాల యాదగిరి, బాలయ్య, రాఘవ లు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై పెరిగిన వాహనాల రద్దీ



నవతెలంగాణ-ఆలేరుటౌన్

2024 నూతన సంవత్సరం సందర్భం పురస్కరించుకొని ప్రారంభ రోజు సోమవారం హైదరాబాద్ , వరంగల్ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. కార్లు,ద్విచక్ర వాహనాలపై వరంగల్ వైపు గ్రామాలలో మర్యాదపూర్వకంగా బంధుమిత్రులను కలుసుకునేందుకు పట్నం వాసులు పల్లెలకు తరలి వెళ్లడంతో జాతీయ రహదారి పై వాహనాలు రహదారిపై అధిక శాతం కనపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులకు వరుస సెలవులు ఆదివారంతో పాటు సోమవారం అడిషనల్ గా సెలవు రెండు రోజులపాటు రావడంతో ఆర్ టిసి బస్సులలో సైతం ప్రయాణికులు కిక్కిరిసి ప్రయాణించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలేర్ పట్టణంలో శ్రీ కనకదుర్గ ఆలయం, శివాలయం, శ్రీ రంగనాయక ఆలయం ,చాముండేశ్వరాలయం, రామాలయం ప్రధాన దేవాలయాలలో దూర ప్రాంతాల నుంచి వచ్చి భక్తులు దర్శించుకున్నారు, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు.



యేసునామకరణ దేవాలయంలో ఘనంగా ప్రారంభమైన ఉత్సవాలు

నవతెలంగాణ-మునుగోడు

యేసు నామకరణ దేవాలయ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం మండల కేంద్రంలోని కమ్మగూడెం యేసునామకరణ దేవాలయంలో ప్రతిఏడాది ఆనవాయితీగా సమర్పించే కొవ్వొత్తుల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. బ్యాండ్ వాయిద్యాలతో భక్తులందరూ ప్రార్థనా మందిరానికి చేరుకున్నారు. దేవాలయంలో ప్రతి ఒక్కరు కొవ్వొత్తులు వెలిగించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం యేసు నామకరణ కళావేదిక నందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.చిన్నారుల నృత్యాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మత గురువులు, సంఘపెద్దలు, గ్రామ క్రైస్తవులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చండూరు



చండూరు మున్సిపాల్ పరిధిలోని సర్దార్ కాలనీకి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు ప్రకాష్(30) సోమవారం ఆరోగ్యం బాలేక అకాల మరణం పొందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర పద్మశాలి నాయకుడు కర్నాటి విద్యాసాగర్ రు.10,000 ఆర్థిక సహాయం, చండూరు పద్మశాలి సంఘం తరపునుంచి ఒక క్వింటాలు బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం బిక్షమయ్య,ఉపాధ్యక్షులు పున్న ధర్మేంద్ర, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు ప్రచార కార్యదర్శి చిట్టిప్రోలు వెంకటేశం కార్యవర్గ సభ్యులు కర్నాటి శ్రీనివాసులు, రావిరాల శ్రీను, ఏలే సుధాకరు, గంజి వెంకటేశం, రాపోలు జగదీసు, ఉభయదేవాలయాల చైర్మను రావిరాల నగేశు, సంగం సభ్యులు పాల్గొన్నారు.